

# ఉగాది బాలు

## పూడిపెద్ది వెంకటరమణయ్య

---

ఆర్ అందు సన్న గడియారం అప్పుడె ఆరూ యేభైతొమ్మిది రూపాయి మొగాన, పొట్టి పొడుగూ భేదంతో చేతులూచుకొని మరీ చూపించింది. మొదటి గంట గణగణ గణగణ మ్రోగింది. గుడారమంతా హడావిడి తూగింది. నీలి నీడ లల్లుతున్నాయి 'నేవీ బ్లూ'కోట్లు ఆ తొలి ప్రొద్దు తొలకరిలో ఆర్ద్రిపు పురుగుల్లాగు ఎఱ్ఱ కోట్లు, తెల్లని పంచలు మల్లో, ఉల్లో, మరి యేమో! పింజాలూ, కుచ్చెళ్ళూ, విరుపుకు కచ్చలూ, సుర్వాత్రిప్పులూ, సూడార్లూ చేడొలుకట్లూ, అప్పటి ఫాషన్, అప్పటి వేషం-కుర్చీ బల్లలనడుమను కూర్చిన పూవుల్లాగు—పేర్చిన బొమ్మల్లాగు మాటలు నేర్చిన యంత్రాల్లాగు వచ్చి పోయేవారికి ప్రసన్న వదనాలతో "ఉగాది ఉదయం" "ఉగాది ఉదయం" ధ్వనిస్తూ ప్రతి ధ్వనిస్తూ క్రాపింగులు బయల్పడ టోపీ లెత్తి చేతులు కలిపి కుదిల్చి, సిగరెట్ల రొయ్యి విదిల్చి సగ మింగ్లీషూ సగం తెలుగూ, హిందూ దేశం అంటె ఒకటో రెండో హిందీ ముక్కలు తగిలిస్తూ అందీ పొందని అన్ని సంగతులూ ముందూ వెనుకా ఆలోచింపగా బందిపోటుగా దూటాడేస్తున్నారప్పుడు విందుకు వచ్చిన బందుగులందరు. పరమమిత్రులూ, పరిచయస్థులూ, పలుకరింపు హితులూ, ఎవరెవరో వస్తున్నారు.

టంగు టంగుమని టక్కు టిక్కు లయతో, ఏడుసారులు ఆ గడియారం ఆగీ ఆగక వాగింది. రెండవగంట ఒంగుడాంగు డింగు డాంగుమని పాడు పాటగా బోసినోటి నాలుక పొరలించుకొని జిగాజిగీగా ఉగాది పాట పాడింది ఆగింది.

సూది రాలితే వినబడుతుంది. ఊర్పులు కూడా సంకోచంగా ముక్కుపుటాల్లో ముడుచుకుపోయాయి. అందరి నడుమా ఎత్తు పీట మీద నిలచేడా యజమాని. ఆరుగురు కూతుండ్రు అంతా బి.ఏ. చదివినవారే. అంత యీడు లేదేమో అనిపించే ఇల్లాలు. ఆతనిని చుట్టి నిలబడ్డారు. ఆతడు చేయెత్తి వాయెత్తి వారి కందరకు స్వాగత మిచ్చేడు. కడచిన సంవత్సరముల



ఫలితాలుగ ఆలు బిడ్డలను వ్రేలెత్తి చూపేడు. ఉగాది సొగసులు వర్ణించేడు. క్రొత్త నిమిసాలు దివసాలు, మాసాలుకూడా జిలుగు జిలుగుగా నాలుక కొననే చిత్రించేడు. అందరూ అన్ని జతల కండ్లూ అతనిమీదనే ఉంచి, అన్ని జతల చెవులూ తుక్కు దులుపుకొని విన్నారా ఉగాది సందేశాలు, ఉపదేశాలు, ఆదేశాలు. శాస్త్రమా? సాత్యమా? నేర్పరి చిత్రకారుడు కుంచె దులిపినా మంచిపటమే! కాని మాటలేదు కాద నేవా రసలేలేరు. ఎగిరిపడ్డ కెరటపు చప్పుడు లాగు ఒక్కమా రెగసిపడ్డాయి చప్పట్ల చప్పుళ్లు అందులో త్రుళ్ళిన నత్తగుల్లల్లాగు అక్కడా అక్కడా త్రుళ్లేయి మాటలుకూడా శబాసర్థ మిచ్చేవే! బాగుంది! మంచి మాటలతో ఉగాది తల యెత్తింది.

కాస్మెటిక్ పాపట బొట్లు, షెర్రీబ్లాసమ్ చెక్కులు, లారెన్నెండు మేయో చూపులు, బనారసు పూవుల మైదీవలు, బరమా నడకలు, వెస్టెండుకో, వీకమ్నీ, ముంజేతులు_తల్లీ బిడ్డలు ఏడుగురూ అక్కల్లాగా పోతరాజులలోనికి దిగేరు, గెలుపొంది నవ్వూ హాల్లో విజయలక్ష్ముల్లాగు, ఇంగ్లీషూ తెలుగూ కలచి కవ్వానబెట్టి కల గలుపు రసం పంచే జగన్మోహినుల లాగు, ఆ ఆగంతుకులు కారు. అతిథులుకారు, అభ్యాగతులు, కారు, సమయానికి తయారయిన బాటసారులు, పాంథులు, యాత్రికులు, వారి నడుమను పచారు చేస్తున్నారా బాలికలో, భామినులో.

బల్లలమీద పళ్ళేలు తెల్లగ ఉమ్మెత్త పువ్వుల్లాగు, కుండ్రంగా చందమామల్లాగు, మచ్చా డాగూ లేకుండా స్వచ్ఛంగా మంచు బిళ్ళల్లాగు కానక్కలడుగుతాయేమో! కాళీచూపులు ప్రసరిస్తున్నాయి. వానిలో వెండిని మరపించే 'నివాడా' చెమ్చాలు_మెరపు తీగల్లాగు-దూపుడు చుక్కల్లాగు-తోచేయి.

ఆ కాంతల చేతుల్లో చీనాగిన్నెలు, తొణకకుండా, నిండుగా, నున్నగా, సాధువుగా, సరళంగా, వ్రేళ్ళలో ఇమిడే అమాయికంతో కనబడ్డాయి. అందరి నాల్కలులో లోపదనెక్కేయి. ఉగాది ఊటలు ఊరేయి_క్రొత్త క్రొత్త రుచులకు చిత్తడి గురిసేయి. వాళ్ళ హృదయాలుకూడా ఏదో వింత సంచలనం పొందేయి. ఉగాదిబాలు ఉగాదిబాలు!

వంచీ నించీ వడ్డన అయింది. "పుచ్చుకోండి! వహ్వా! వహ్వా! ఉగాదిబాలు! మీ పుణ్యాలుచ్చేయి. నాల్కలరేఖలు బయలు పడ్డాయి. జిహ్వాలు లేచి వచ్చినాయా? ఉగాది చుక్కలు ఎక్కుడులో నున్నాయి. మీకేమీ? అదృష్టవంతులూ! మీ నోళ్ళను వెండి చెమ్చాలే

ఉన్నాయి!" దూరంగా నిలబడి ఇదంతా దృశ్యంగా చూచేవాళ్ళ కిలాటి ఊహాలు పుడతాయి.

క్రింది పెదవులు గడ్డపుముసు సంటూవంగి విరిగి రెండువైపులా మీది పెదవినంటే చెక్కులలోకి సాగేయి. వెనుకకు వెనుకకు వెడలిన దౌడలు తమ్ములంటి తడబడ్డాయి. కనుబొమ్మలు దిగేయి. కన్నులలో నమ్రత తేలింది. నాల్కలులో లోత్రమాన్పడ్డాయి. కుతుకలులో లో ఘూర్ణిల్లేయి. అందరి హృదయాలూ మతాబ వెలుగులో వెల వెల వారేయి. మంచివి లేకున్నా పుల్లలు మొలచేయి. అలాగు ఆగింది ఉగాది సభా నాగరికత.

పుచ్చుకోండి! పుచ్చుకోండి! ఉగాది పాయసం! వారి శక్తి కొలదీ పత్రం, పుష్పం, ఫలం, తోయం అన్నీ ఆ పాయసంలోనే సమర్పించేరు. గురుభక్తి, దైవభక్తి! చూపించేరు.

చివురులోని వేపపువ్వు, పువ్వులోని మామిడి పిందె, దోరదోరగా పండిన చింతపండూ నీటను గలిపి, చేదు చేదుగా, వగరు వగరుగా పులుపు పులుపుగా చేసిన ఉగాది పాయసం! పుచ్చుకోండి! పుచ్చుకోండి.

నవ్వులాట అని యెవరంటారు? ఆ సభలో జడ్జీలూ, కలకటేర్లూ, పెద్ద పెద్ద ఉద్యోగస్థులూ వసతి దారులూ. పసగలవారూ, లక్ష్మీపుత్రులూ పండితులూ, పద్యా ల్లల్లేవారూ, ఇందరితో ఇందరితో నవ్వులాట పనికివస్తుందా? మరపింతాలూ మాట వరుస పనులూ పనికివస్తాయా! ఇదంతా ఖాయా చిత్రాల్తీసి సంచికలకు పంపేరు. లేదన గలరా? కాదనగలరా? వాదన కవకాశం ఉందా? మరపించే సమయం కాదు. నవ్వించే నాటకం కాదు. ఇదంతా శాస్త్ర సమ్మతమై తెలుగు నాటను ఇంటింటా నాటుకొని ఇప్పటికీ జరిపే ఆచారం! ఉగాది తిండికి మొదలు.

---





భృంగామలకతైలము

మెదటికి, శరీరానికి చలువదన మిచ్చును.

1 ఔన్సు మాదిరి బుడ్డి $2\frac{1}{2}$ అణాలు.

6 ఔన్సుల బుడ్డి 12 అణాలు.

నంజనగూడు పండ్లపొడి

I.O.L. 61. మెడికల్

యునైటెడ్ కన్సర్న్స్ ... మదరాసు

300 కృత్రిమర్గ కాలకి మోసపోకండి. సరాసరి వొక్కే ఆర్డరివ్వండి 8 అ. 6 ప్యాకెట్లు. తపాలాచార్జీ ఉచితము.

హోల్ ఏజెంట్లు: యునైటెడ్ కన్సరన్, బందరువీధి, మద్రాసు.

కాకినాడ, సూర్యారావుపేట, లక్ష్మీనారాయణకంపెనీ,

రాజమండ్రి, అరవరామస్వామి అండ్ సన్సు,

బందరు, ఆనందాఫార్మసీయందును దొరుకును.